


# నవభూమి వరంగల్

అనుబంధం

07 నవంబర్,2024 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## గ్రామ పంచాయతీ సిబ్బందిని

# పర్మినెంట్ చేయాలి

- ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా
- జిల్లా కలెక్టరుకు వినతి పత్రాన్నిఅందజేస్తున్న సిఐటియు, యూనియన్ నేతలు
- 20 వరకు డిమాండ్లను పరిష్కరించక పోతే నిరవధిక సమ్మెకు సిద్ధం
- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్ 6:** జిల్లాలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికు లను ప్రభుత్వంపర్మినెంట్ చేయాలని వేతనా లకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెలనెల సిబ్బంది అకౌంట్లోనే వేయాలనిప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ సిఐటియు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ%శీ% ముందు బుధవారం పెద్దఎత్తున ధర్నా కార్యక్రమంనిర్వహించారు ఈసందర్భంగా పెద్దఎత్తున నినాదాలు చేశా రు.వివిధ డిమాండ్లతో కూడినవినతిపత్రాన్ని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్కుఅందజేయ డం జరిగింది.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమానికి యూనియన్ జిల్లా నాయకులు మల్లాచారి అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లాఅధ్యక్షులు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడా రు.గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేత నాలు తక్షణమే చెల్లించాలన్నారు ప్రభుత్వం ఈమధ్యప్రకటించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ ఉద్యోగులకు నేరుగా వేత నాలు ఇచ్చే విధంగా వేతనాలను గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్నిడిమాండ్చేశారు. గ్రామపంచా యతీవ్యవస్థ ఏర్పడి 60సంవత్సరాలు గడిచి నప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మి నెంట్ చేయకపోవడం ప్రభుత్వాల దివాలా కోరు విధానాలకు నిదర్శనమన్నారు. తరాలు ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ బ్రతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంగ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయా లని డిమాండ్చేశారు నవంబర్20వతేదీలోపు గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు అన్నింటిని పరిష్కరించకుంటే నిరావధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్అండ్ వర్కర్స్ యూని యన్ సిఐటియు జిల్లా_మండల నాయకులు పి మల్లేశం ఎం రామ్ నారాయణ డి పాండు రంగం ఏ.వెంకట్రెడ్డి ఐలయ్య గుర్రపు లాజర్ సోమన్న పరంజ్యోతి వెంకటేశ్వర్లు సాంబార్ కృష్ణమూర్తి,జింక.బాబు,ఎండి.మూసుమియా,బాల్ రాజు,బాల నరసయ్య, మహేందర్ పాషామియా యాకుబ్ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




## సమగ్ర సర్వేకు ఎన్యుమరేటర్లకు

# ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(6)** జిల్లాలోని సమగ్ర కుటుంబ సర్వేకు వస్తున్న ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా బుధ వారం మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్ కాలనీ, గిర్నిగడ్డ, కుర్మవాడలో జరుగుతున్న సర్వేతీరును జిల్లాకలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేతో సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరికీ సమాచారాన్ని వెల్లడిచేయడం జరగదని అందువల్ల ప్రజలు వివరాలిచ్చేవిషయంలో ఆందోళన చెందాల్సిన అవసరంలేదని స్పష్టంచేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైనసమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్రఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పుసమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈసమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయి లోశిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈనెల6నుండి8వరకు ఇండ్లను సందర్శించి ఇండ్లజాబితానురూపొందించడంజరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులునింపవద్దని, ఏవైనసందేహాలుంటే సూపర్వైజర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్లజాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించా లని చెప్పారు. సర్వేఫారంలోపూర్తివివరాలను నింపాలని ప్రతి ఇంటిక ివెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్చేయడం జరుగుతుం దని తెలిపారు.ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# సీసీ కెమెరాల ఏర్పాట్ల కొరకు వ్యాపారస్తుల విరాళం

## కాటారం మండల కేంద్రంలో మేము సైతం అంటూ 50,000/- రూపాయలు విరాళం అందించిన గృహ నిర్మాణ మెటీరియల్ సంఘం సభ్యులు



**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:**కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్న తరుణంలో గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరా ల కొరకు యాభై వేల రూపాయలను విరాళంగా ఇచ్చామని గృహ నిర్మాణ మెటీరియల్ సంఘం సభ్యులు తెలిపారు. అధునాతన మైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం మా యొక్క గృహ నిర్మాణ మెటీరియల్ సంఘం ను సంప్రదించగా దానిలో భాగంగా మా గృహ నిర్మాణ మెటీరియల్ సంఘం ద్వారా యాభై వేల రూపాయలను (50,000/-) కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆద్వర్యంలో కాటారం సీఐ నాగార్జున రావు కు మంగళవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జున రావు,ఎస్ఐ మ్యాక అభినవ్,గృహ నిర్మాణ మెటీరియల్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి చౌరస్తాలో గల బాలాజీ ప్రైవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బుధవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. మధుసూదన్ కు వినతిపత్రం సమర్పించారు. ఒక వేళ ఇట్టి విషయం పై స్పందించక పోతే డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలకు పూనుకుంటామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేసాడు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలోని స్థానికంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బాలాజీ ప్రైవేటు హాస్పిటల్ పై చర్యలు తీసు కోవాలని కనీస మౌలిక వసతులు లేకుండా ధనార్జనే ధ్యేయంగా పేద ప్రజల అనారోగ్యాలను ఆసరాగా చేసుకుని అవసరం ఉన్నా, లేకపోయినా హైడోస్ మెడిసిన్స్,సెలైన్స్,స్టెరాయిడ్స్ ఇస్తూ జాతీయ ప్రధాన రహదారిని ఆనుకొని ప్రమాదం జరిగితే రక్షణకు అవకాశం లేకుండా ఇష్టానుసారంగా పేద ప్రజల రక్త మాంసాలతో అధిక ఫీజు లతో దోపిడీ చేస్తున్న శ్రీ బాలాజీ హాస్పిటల్ పై సంబంధిత అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి సీజ్ చేయాలని వినతి పత్రంలో కోరాడు. ఇంతకాలం ప్రజలను మోసం చేసినందుకు కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ గడ్డం కవిత,జిల్లా ఉపాధ్యక్షురాలు పనికర రజిత,ఎర్ర సుజాత, జ్ఞానేశ్వరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## సన్న రకం దొడ్డు రకం వడ్లకు వేర్వేరుగా

# కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**పాలకుర్తి నవభూమి నవంబర్ (6)** సన్నరకం, దొడ్డురకం వడ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని సన్నరకం దొడ్డురకం దాన్యంకొను గోళ్లను వివరించి చెప్పాలన్నారు. ధాన్యం ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలనిచెప్పారు. తేమశాతంవచ్చిన సన్నరకంధాన్యాన్ని ముందుగా రవాణా చేపట్టాలన్నారు. సన్నరకం ధాన్యాన్ని ప్రోత్స హించేందుకే500రూపాయలు బోనస్సు ప్రభుత్వం ఇస్తున్నదన్నారు.. బుధవారం పాలకుర్తి మండలంలో కలెక్టర్ పర్యటించి ఈరవెన్ను, తొర్రూరు,జె,చాకలి ఐలమ్మ పాల కుర్తి మార్కెట్ యార్డులలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ ధాన్యాన్ని పరిశీలించి సన్నరకం, దొడ్డురకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటుచేసి కొను గోలు చేయాలని,మూమెంట్ రిజిస్టర్లో కేంద్రం నిర్వహణ పనితీరును నమోదు చేయాలని సహకాం ˆసంఘ నిర్వాహకులకు సూచించారు. తేమశాతం వచ్చిన సన్నరకం ధాన్యాన్ని ముందుగా తరలించాలన్నారు. ఓపిఎమ్మెస్పై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని, రైతులు తమ పొలాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలుకేంద్రాలకుతేవాలన్నారు. మార్కెట్ యార్డ్లో ఉన్న స్థలాన్ని వినియోగించుకోవాలన్నారు. తేమశాతం ప్రతిరోజు రైతులకు చూపిస్తూ రిజిస్టర్లో నమోదుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాసరావు,పిఏసి.ఎస్ చైర్మన్ మైసి రెడ్డి, ఏఈఓ దీపక్, రాధిక, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## టీచర్లకు ఎన్నికల హామీలు

# అమలు చేయాలి

- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు -బలాష్టి రమేష్
- కేజీబీవీలలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి
- సర్వీస్ రూల్స్, రెగ్యులర్ స్కేల్స్ అమలు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి




**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గంగారం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ ఆగస్టు 2004లో భారతదేశ వ్యాప్తంగా ఆర్భాటంగా ప్రారంభించిన కస్తూరిబా గాంధీ విద్యాలయాలు సమస్యలకు నిలయంగా మారాయి. ఎన్నికలలో వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం అట్టి పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమయానికి వేతనాలు అందించాలని తక్కువ వేతనాలతో పనిచేస్తున్నావారి పోస్టుల రెన్యువల్ విధానాన్ని రద్దుచేసి, సర్వీస్ రూల్స్ రూపొందించి రెగ్యులర్ స్కేల్సు ప్రకటించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందులో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు మెడికల్ రియంబర్స్మెంట్ మరియు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , ప్రభుత్వం వారి వాగ్దానాలను అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఇకనైనా వారు స్పందించి కేజీబీవీ లలో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు న్యాయం జరిగేలా చూడాలని అందులో విద్యను అభ్యసించే విద్యార్థినిలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని దానితో పాటుగా పూర్తిస్థాయిలో పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు కుల గణన పేరిట. ఒక్కపూటబడుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయము ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడాని కె నని ఒక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఒకేరోజు కాకుండా ఒక్కరోజు కులగనన చేసిన ఉపాధ్యాయుడు మరుసటి రోజు పాఠశాలకు వెళ్లేలా సర్దుబాటు చేస్తూ పాఠశాలలు కొనసాగేలా చూడాలన్నారు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న డి ఏ లను ప్రకటిస్తూ పి ఆర్ సి ని అమలు చేయాలన్నారు ఆర్భాటంగా ప్రారంభించబోయే సమీకృత గురుకులాలలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధంగా దాని విధివిధానాలు ఉండాలని కోరారు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు .ఇంకా ఈ కార్యక్రమంలో గంగారం మండలాధ్యక్షులు పె నక వీరస్వామి కొత్తగూడ మండల అధ్యక్షులు తోట రమేష్ నెల్లికుదురు మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నేటి ఆత్మీయ సన్మాన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

## కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి కి నేటి రోజున గారెపల్లి లో గల బిఎల్ఎం గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ,గాండ్ల (రెడ్డి గాండ్ల) కుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఉంటుంది.కావున మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు,యువకులు, గాండ్ల (రెడ్డి గాండ్ల ) కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రోజు (గురువారం రోజున) జరిగే ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేశాడు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,విశిష్ట అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ,ఆత్మీయ అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, ప్రాజ్ఞ అతిథిగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు లు హాజరు అవుతున్నారని తెలిపాడు.

# పాలకుర్తి కాంగ్రెస్ఇన్చార్జి ఝాన్సిరెడ్డిని పరామర్శించిన మొగుళ్ళ.కుమార్ దంపతులు



**పాలకుర్తి నవభూమి నవంబర్ 6:** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి నాయకురాలు హనుమాండ్ల. ఝాన్సి రాజేం దర్ రెడ్డిని వీరఅభిమాని మొగుళ్ళ.కుమార్ మహేశ్వరి దంపతులు మర్యాదపూర్వకంగా కలసి బుధవారం పరమర్శించారు. ఆరోగ్యం బాగున్నదా?అని తెలుసుకున్నారు. ఆభగ వంతుని దీవెనలు,ప్రజల ఆశీర్వాదనలతో చల్లగా ఉండాలని కోరుతూన్నా మని తెలీ పారు.

# పాలకుర్తి మండలకేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**పాలకుర్తి నవభూమి నవంబర్ 6:** జిల్లాలోని పాలకుర్తి మండలం కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో భాగంగా బుధవారం గణకుల ద్వారా చేపడుతున్న గృహాలగుర్తింపు,గృహానికివేస్తున్న స్టిక్కరింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లా డారు.కలెక్టర్తో పాటు పాలకుర్తి మండల తాహాశీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్.లు పాల్గొన్నారు.



# ఈబీ నెంబర్లను స్టిక్కర్లపై తప్పనిసరిగా వేయాలి

## ప్రతి ఇంటిపై కనపడే విధంగా అంటించాలి

## జిల్లాలోని ప్రతి ఇంటిని నమోదు చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(6)** ఈబి నెంబర్లను స్టిక్కర్లపై తప్పనిసరిగా వేయా లని,ప్రతిఇంటిపై కనబడేవిధంగా అంటించా లని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికా రులను ఆదేశించారు.ఈసందర్భంగా బుధ వారం. సామాజిక ˇఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేకొరకు జిల్లాలోచేపట్టిన సమగ్రకుటుంబ సర్వేతీరును జిలా ్లకలెక్టర్ పాలకుర్తి ,లింగాల ఘనపూర్ మండలాల్లో పాటునెల్లుట్లగ్రామం లో,పర్యటించిపరిశీలించారు.సుమారు150 ఇళ్ళకు ఒక ఎన్యూమరేటర్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.వారు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నందునప్రజలుసహకరిం చాలన్నారు.సర్వే చేసినట్లుగా ప్రతిఇంటిపై తప్పనీసరిగాస్టిక్కర్నిఅంటీంపచేస్తామన్నారుసర్వేకుకావలసినపత్రాలనుముందు గాసిద్ధం చేసిఉంచుకోవాలని తెలియజేశారు.9వతేదీ నుండి సర్వేపారంతో ప్రతిఇంటికి వచ్చి సమ గ్రంగాసామాజికకుటుంబవివరాలనునమోదు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ ఆర్డిఓ సుశీల తాసిల్దార్శ్రీనివాసరావు,ఎంపీడీవోరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల నాయకులు



**రాయపర్తి నవంబర్ 6 (నవభూమి):** రాయపర్తి మండలం,కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దెల కొమురయ్య తల్లి. మద్దెల వెంకటమ్మ నిన్న సాయంత్రం ఆనారోగ్యంతో మరణించగా,ఈ రోజు వారి పార్ధివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబా సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినా ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో సరికొండ కృష్ణా రెడ్డీ,రెంటాల గోవర్ధన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, పీరాని ప్రవీణ్ ,గుజే సుధాకర్ , తూల్ల యాదగిరి,గాజుల నరేందర్,రాజశేఖర్,భూక్య రవి,కొసన శోభ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ను విజయవంతం చేయండి





**తొర్రూరు-నవభూమి:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలలలో గురువారం జనవిజ్ఞాన వేదిక తొర్రుర్ మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వివిధ పాఠశాలలకు సీల్డ్ కవర్లో ప్రశ్నాపత్రాలు అందించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా సైన్స్ ఉపాధ్యాయులు కలిసి ఈనెల 7న 8,9,10 వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి పరీక్ష నిర్వహించాలని కోరారు. పరీక్ష అనంతరం ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచినటువంటి వారిని గుర్తించి పాఠశాల నుండి ముగ్గురు తో కూడిన బృందాన్ని మండల స్థాయికి ఎంపిక చేయాలని అన్నారు. ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ తో విద్యార్థులు చిన్నప్పట్నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని అదేవిధంగా వారిలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు ఈ సందర్భంగా ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని పరీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

## జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(6)** జిల్లాలోని చిల్పూర్, తరీగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల్లోని ధాన్యం కొను గోలు కేంద్రాలను అదనపుకలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ బుధవారం సందర్శించి పరిశీ లించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు కొనుగోలు చేసిన వరి ధాన్యం త్వరితగతిన ట్యాగ్చేసిన మిల్లులకి తరలించాలన్నారు. కొనుగోలు వివరాలను ఓపిఎంఎస్ సైట్లో ఎప్పటికప్పుడు నమోదు చేసి ఆయారైతుల అకౌంట్లలో డబ్బులుజమ అయ్యేలాచూడాలన్నారు ప్రతీకొనుగోలు కేం ద్రాలలోసరిపడటార్పాలిన్,తేమశాతంకొలిచే పరికరాలు,రైతులకు మౌలిక సదుపాయాలు ఉండాలని నిర్వాహకులను అదనపు కలెక్టర్ ఆదేశించారు అనంతరం తరీగొప్పుల మండ లంలోని అబ్దుల్ నాగారంలో జరుగుతున్న సమగ్రసర్వేతీరునుపరిశీలించిఅధికారులకు తగుసూచనలిచ్చారు.ఈకార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు ,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



**రాయపర్తి నవంబర్ 6 (నవ భూమి):** రాయపర్తి మండలం తిరుమలయ పల్లి గ్రామానికి చెందిన వల్లపు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యవసర సరుకులను పంపిణీ చేయించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో గజవెల్లి అనంత ప్రసాద్ ,జినుగు అనిమి రెడ్డి ,వల్లపు యాకయ్య సాంబరాజు, కవిత ,వశపాక కుమారస్వామి ,దోకురు దేవేందర్ పాశం నరోత్తం రెడ్డి ,వశపాక మారయ్య ఆడెపు రాధాకృష్ణ దొకురు సోమేందర్ ముద్రబోయిన వెంకన్న ,మహమ్మద్ యూసఫ్ ,కోట బిక్షపతి ,ఎనగందుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సమతా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**తొర్రూరు-నవభూమి:** తొర్రూరు పట్టణ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ సోషల్ మీడియా ద్వారా జరిగే ఇష్యూస్, చిన్న వయసులో జరిగే వివాహాలు, వివాహం జరిగిన తర్వాత సమస్యలు గురించి వివరించారు. ఎస్ఐ రాంజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినిలకు రోడ్డు భద్రత, డ్రైవింగ్ లైసెన్స్, యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి అని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే ఒక గంటలోపు 1930 కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సైబర్ నేరాల నుండి కాపాడవచ్చు అని చెప్పారు. ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, హరిబ్రహ్మాచారి, కానిస్టేబుల్ నరసమ్మ, కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ పిఓ రామకృష్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి నవంబర్ 6:** జిల్లాలోనిపాలకుర్తి మండలం కొండాపూరం, పూసలతండా,బొమ్మెర,వల్మిడి,మంచుప్పుల,తీగారం, మైలారం గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్సపొంది ఇంటికి వచ్చిన వారితో పాటు మృతిచెందిన కుటుంబాల సభ్యులను పరా మర్శించి,ధైర్యంగాఉండండని అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు బుధ వారం భరోసాను కల్పించినారు.ఈకార్యక్ర మంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, మండల నాయ కులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి

### ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్





**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** కాటారం నుంచి గుమ్మల్లపెల్లి వరకు రహదారి నిర్మాణ పనులు గత సంవత్సర కాలంగా చేస్తూనే ఉన్నారు.కానీ ఇంతవరకు పూర్తి కాలేదు.కాంట్రాక్టర్ నత్తనడకన పనులు చేస్తూ ఉండడంతో ఆ గ్రామాల ప్రజలు,చుట్టుపక్కల గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ అన్నాడు.రోడ్డు నిర్మాణం మధ్యలో ఆపి కంకర పోయడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నాడు.ప్రతి నిత్యం కాటారం నుంచి గుమ్మల్లపెల్లికి వెళ్లే వాహన దారులు స్కిడ్ అయి పడుతున్నారని అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని,రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,లేని పక్షంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఈశ్వర్,డివిజన్ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని చింతకాని గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చంద శ్రీనివాస్ ఇటీవలి కాలంలో నూతనంగా గృహం నిర్మించుకోగా అట్టి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ఇంచార్జీ జోడు శ్రీనివాస్,రామిల్ల కిరణ్,శ్రీ లక్ష్మీ చౌదరి,జాడిశ్రీశైలం,తైనేని సతీష్,మండల లక్ష్మారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమగ్ర సర్వేలో భాగంగా గృహానికి స్టిక్కరింగ్ వేస్తున్న జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**పాలకుర్తి నవభూమి నవంబర్ 6:** జిల్లాలోని పాలకుర్తి మండలం కేంద్రంలో బుధవారం నిర్వహిస్తున్నసమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో భాగంగా గణకుల ద్వారా చేపడుతున్నగృహాల గుర్తింపు, గృహానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్టిక్కటింగ్ వేశారు.ఈకార్యక్రమంలో పాలకుర్తి మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్ లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రారంభమైన కుటుంబ సర్వే

**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కుటుంబ సర్వే బుధవారం రోజున కాటారం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో ప్రారంభించారు.ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక,ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. ఉన్న ఆస్తులు ఎన్ని,అప్పులు ఎన్ని,ఆదాయం ఎంత,ఇంట్లో ఎంతమంది ఉంటారు,ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా,ప్రజా ప్రతినిధిగా ఎన్నిక అయ్యారా,ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు.సర్వేలో కుటుంబ యజమాని,సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు,వారు చేసే వృత్తి, ఉద్యోగ వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు.ఈ కార్య క్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి,సూపర్ వైజర్ లు,ఎన్యుమరేటర్లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.











## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**కాటారం,నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున రోడ్ ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి తండ్రి సమ్మయ్య ఇంటి వద్దకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెళ్లి ప్రమాదంలో గాయపడ్డ సమ్మయ్య ను పరామర్శించారు.అతని గుండెలో ధైర్యాన్ని నింపాడు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జోడు శ్రీనివాస్,ఊర వెంకటేశ్వరరావు,రామిల్ల కిరణ్,బొడ్డు రాజబాబు, శ్రీ లక్ష్మీ చౌదరి,తయినేని సతీష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో దారుణం

### కుళ్ళినకోడిగుడ్లనుఅందజేస్తున్నఅంగన్వాడి కేంద్రం పట్టించుకోని సంబంధిత అధికారులు సిబ్బంది



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(6)** జిల్లాలోని పాలకుర్తి మండలం తీగారం గ్రామ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లలో కుళ్ళిన కోడిగుడ్లు ఉండడంతో గర్భిణీ స్త్రీలు కంగు తిన్నారు నాసిరకమైన కోడిగుడ్లను సప్లై చేస్తుండడం తో కేంద్రంపై ప్రజలు,గ్రామస్తులు గర్భిణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈతీగారం గ్రామంలో అంగన్వాడి టీచరా కాటూరి.సంధ్యరాణి విధులు నిర్వహించకుండా బినామీ పేరుపై బొంకూరి.కొండమ్మ అనే మహిళను కాంట్రాక్ట్గా మాట్లాడుకుని పెట్టుకున్నారని సమాచారం.దాదాపు ఒకసంవత్సరం పాటు ఇప్పటి వరకు సంధ్యారాణి విధులు నిర్వ హించక పోవడంతో పాటు కుళ్లిపోయిన గుడ్లను గర్భిణీలకు అందజేయడం పలు విమర్శలకు తావునిస్తున్నది.ఇట్టి విషయం పై అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం సిగ్గుచేటుగా ఉందని ప్రజలు గర్భి ణీలు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇట్టి విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ను పరిశీలిం చిన నల్ల శ్రీరాములు

**పాలకుర్తి నవభూమి నవంబర్ (6)** పాలకుర్తినియోజకవర్గ ఎమ్మెల్యేమామిడాల యశస్వినిరెడ్డి,ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కొడకండ్లవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నల్ల ఆండాలు (దేవరుప్పులమండలమాజీజెడ్పీటీసీ)నియమితులైన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఈనెల13వతేదీన ప్రమాణస్వీకా రం కార్యక్రమాన్ని కొడకండ్లలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం బ్లాక్కాంగ్రెస్ అధ్య క్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్లతో కలిసి మార్కెట్ను దేవరు ప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు సందర్శించారు.వారితో పాటు దేరుప్పుల,కొడకండ్ల మండలాల నాయకులు పాల్గొన్నారు.



# మండలంలో ప్రారంభమైన కుటుంబ సర్వే



**తొర్రూరు-నవభూమి:** మండల వ్యాప్తంగా కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. మండలంలోని ఆయా గ్రామాల్లో సర్వే తీరును ఎంపీడీవో నరసింహారావు,ఎంపీఓ పూర్ణచందర్లు పర్యవేక్షించారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో కొనసాగుతున్న సర్వేను కమిషనర్ శాంతికుమార్ పరిశీలించారు. సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఎన్యుమరేటర్లలో ఎక్కువ మంది ప్రాథమిక పాఠశాలల టీచర్లు ఉండడంతో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సర్వే చేపట్టారు. సెలవు రోజుల్లో సైతం ఈ సర్వే కొనసాగనుంది. ఏ ఇంటికి ఎన్యుమరేటర్ ఎప్పుడు వస్తాడనే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.దీంతో ఆయా కుటుంబాలకు సంబంధించిన పెద్దలు లేదా ఎవరు అందుబాటులో ఉంటే వాళ్లు కుటుంబ సభ్యులకు సంబంధించిన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సర్వే సిబ్బంది తెలిపారు.ఇంట్లో ఎంతమంది ఉంటారు? ఏం చేస్తారు? అనే దగ్గర నుంచి కులం, భూమి, సంపాదన, గొర్రెలు, బర్రెలు, అప్పులు, ఆదాయం ... ఏమైనా పదవుల్లో ఉన్నారా? తదితర ప్రశ్నలకు సమాధానాలు సేకరించి ఆ వివరాలన్నింటినీ ఫామ్ లో ఈ నెల 9 నుంచి నమోదు చేయనున్నారు. మండల వ్యాప్తంగా జరగనున్న సర్వేలో 120 మంది ఎన్యుమరేటర్లు, 13 మంది సూపర్వైజర్లు పాల్గొననున్నారని, 16,648 కుటుంబాలను సర్వే చేయనున్నట్లు ఎంపీడీవో నర్సింగరావు తెలిపారు.

తొర్రూరు మున్సిపాలిటీలో 51 మంది ఎన్యుమరేటర్లు, ఐదుగురు పరిశీలకులు సర్వేలో పాల్గొనగా, 7,949 కుటుంబాలను సర్వే చేయనున్నట్లు కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి

**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల బీ ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకులు హేమాజిపూర్ గ్రామానికి చెందిన ముత్తనోళ్ల రామకృష్ణ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరైనారు. బుధవారం ఈ మేరకు షాద్నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి: మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి

**షాద్నగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని మహబూబ్ నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన కోట్ల అరుణ్ రెడ్డి మల్లేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛమైన తాగునీటికి ప్రాధాన్యతనిస్తున్నారని ప్రజలకు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు స్వచ్ఛమైన తాగునీరును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యురెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, యాదిరెడ్డి, నారాయణరెడ్డి, దండు శ్రీశైలం, వెంకటరాజు, ఆవ రాములు, చెన్నారెడ్డి, బంగారు వెంకటేష్, శ్రీశైలం, సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డిఓ మహిపాల్

**నర్సాపూర్-నవభూమి:** వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా వరస క్రమంలో తేమశాతం చూసుకొని ధాన్యాన్ని తూకం వేయాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ సూచించారు. బుధవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు అలాగే ధాన్యం తూకం వేసే కాంటను పరిశీలించారు

# నేడు కాటారం,మలహార్ మండలాల్లో పర్యటించనున్న మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,నవంబర్ 6 నవ భూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం రోజున మంథని నియోజక వర్గంలోని మంథని,మళహార్, కాటారం మండలాల్లో పర్యటించనున్నారు. గురువారం రోజున ఉదయం 8 గంటలకు మంథని మండలం లో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆద్వర్యంలో 75 లక్షలతో నిర్మించబోతున్న నూతన కెడిసిసి భవన నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేస్తారు.ఉదయం10 గంటలకు మలహర్ రావు మండలం లోని కొండంపేటలో పిఏసిఎస్ ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.ఉదయం 11 గంటలకు కాటారం లో నూతనంగా ఏర్పాటైన మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభిస్తారు.అనంతరం అక్కడే సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.12 గంటలకు కాటా రం మండల కేంద్రం లోని గారెపల్లి లో గల బి ఎల్ ఏం గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ,గాండ్ల (రెడ్డి గాం డ్ల)కుల బంధువుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారని మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.

# న్యాయవిజ్ఞానసదస్సులోపాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి

## జనగామ సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(6)** న్యాయవిజ్ఞాన సధసులోజనగామసీనియర్ సివిల్.జడ్జి సి.విక్రమ్ బుధవారంముఖ్యఅతి థులుగాపాల్గొని మాట్లాడారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ట్రాన్స్ జెండర్స్ సెక్స్ వర్కర్లకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగినది వారికిచట్టాలపై అవగాహనభారత రాజ్యాంగం కల్పించిన బాధ్యతలు హక్కుల గురించి వివరించారు. ట్రాన్స్ జెండర్స్ అండ్ సెక్స్ వర్కర్స్ బాధలు ,కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు.వారికి గౌరవపదమైన జీవితము జీవించటానికి ఉన్న సమస్యలను తెలంగాణ రాష్ట్రన్యాయసేవాఅధికారిసంస్థదృష్టికి తీసుకుని వెళ్తామనిఅన్నారు ఆధార్ కార్డు రెంట్ హౌస్లోఉన్న సమస్యలగురించితెలుసు కున్నారు.ఈకార్యక్రమానికి ఎక్కువగా చదు వుకుని వారున్నారు వారికి చదువుకు తగ్గ ఉద్యోగం దొరికితే గౌరవపదమైన జీవితం జీవిస్తామని,అడుక్కోవటము మానేస్తామని అన్నారు .ఈకార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారిసంస్థ ట్రాన్స్జెండర్ అండ్ సెక్స్ వర్కర్లని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో పారా లీగల్ వాలంటరీలుగా నియమించుట కొరకు విద్యావంతులనుంచి అప్లికేషన్లను తీసుకున్నారు.ఈకార్యక్రమ%శీ%లో లీగ లైట్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మంచాల రవీంద్ర,, అసి స్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, ఐ.జ్యోత్స్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిలర్ శ్రీహరి,పారా లీగల్ వాలంటరీ సీహెచ్ సుందరయ్య రాములు, మారి,ఎన్జి.ఓ అనిత, ఉష మొద లగు వారు పాల్గొన్నారు.



# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు టి.ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావీద్ అలీ సన్మానం



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గొల్ల అంజయ్య ప్రమాణ స్వీకరానికి విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయాల చైర్మెన్ డా,,రియాజ్‌ను సంగారెడ్డి జిల్లా గ్రంథాలయల చెర్మెన్ గొల్ల.అంజయ్య ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా సమక్షంలో...సంగారెడ్డి టి.ఎన్జి.వో జిల్లా అధ్యక్షులు ఎం.డీ.జావీద్ అలీ కార్యదర్శి వి.రవి ఆధ్వర్యంలో సంఘం తరపున ఘనంగా సన్మానించినారు. ఈసందర్భంగా ఎం.డీ.జావీద్ అలీ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో ఒక గంట పాటు గ్రంథాలయాలకు వెళ్లి నైపుణ్యం పెంచుకోవాలని తెలిపినారు. అదేవిధముగా, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు కుడా గ్రంథాలయాలకు వెళ్లి నైపుణ్యం పెంచుకోని పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు, ఇట్టి కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకటరెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్, వి.విజయ్ కుమార్, రవి కృష్ణ, పట్టణ అధ్యక్షులు వెంకటేశం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద రోగులకు వరంలాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

## మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట నవంబర్ 6 నవభూమి ప్రతినిధి-** నిరుపేద ప్రజలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వరం లాంటిదని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి సహాయ నితిపచకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని కూడా కొనసాగిస్తూ నిరుపేద ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు ఈ పథకాన్ని గ్రామాల్లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సిరాజ్యద్దీన్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు బోగ్దత పటేల్ ఎజా స్ పటేల్ మహేందర్ చారి బాల్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు